2023, జూన్ నెల సంచిక

# తమసోమా జ్యోతిర్గమయా...

.....చీకటి నుంచి వెలుగులోనికి

Monthly Magazine of Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital, Rekurthi, Karimnagar సంపుటి: 1 సంచిక: 6

Published by Lion Konda Venu Murthy pmjf, Chairman

Technical Support by Lion Galipelli Venkat, LC Karimnagar Manair

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

### చైర్మెన్ గారి సందేశం



**ప్రియమైన లయన్స్ మిత్రులారా నమస్తే**

జూన్ మాసం పత్రికతో మీ ముందుకు వస్తున్నందుకు సంతోషంగా ఉంది. జూన్ మాసంలో వర్షాలు ఆలస్యం కావడం మూలాన క్యాంపులు నిర్వహించడం ఆలస్యం అయింది. ఈ మాసం కేవలం 3 క్యాంపులు నిర్వహించాము. ఈ మాసంలో ఆసుపత్రిలోని మెయింటనెన్స్ సంతృప్తికరంగా ఉండడం వలన ISO సర్టిఫికెట్ రెన్యువల్ కావడం జరిగింది. కేరళలోని కొచ్చిన్‌లో కొనుగోలు చేసిన HFA మిషన్‌ను రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ గంగుల కమలాకర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రికి తనవంతు సహకారం అందిస్తానని తెలియచేశారు.

మీ

**(లయన్ కొండా వేణు మూర్తి)**
చైర్మన్- లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్,
డా. భాస్కర్ మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి.
Email: kvm5678@gmail.com
Mobile: 63097 20222

*Venu Murthy,*



*Thank you for sharing the report of the Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital and THAMASOMA JYOTHIRGAMAYA e-Magazine.*

*It is great to see the wonderful performance in June. Excellent coverage of Hospital activities. Keep the good work going.*

*My hearty congratulations and compliments to you and your team.*

Vijay Kumar Raju

*Board Appointee & Trustee*

*Lions International*

## ప్రత్యేక నేత్ర సేవలు మరియు నిపుణులైన డాక్టర్ల సందర్శన సమయాలు

గ్లకోమా, డయాబెటీస్ రెటినోపతి మరియు మెల్లకన్నులకు సంబందించిన నిర్ధారణ మరియు చికిత్సల కొరకు ప్రత్యేక నిపుణులైన వైద్యులు ఈ కింద తెలిపిన రోజులలో మన లయన్స్ ఉదార కంటి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు.

### జూలైలో విజిటింగ్ డాక్టర్ల తేదీలు

| | | |
|---|---|---|
| డయాబెటీస్ రెటీనా సేవలు | డా. పావని రెడ్డి | 20 జూలై, 2023 |
| మెల్లకన్ను సేవలు | డా. తులసి ప్రియ | 1 ఆగష్టు, 2023 |
| గ్లాకోమా సేవలు | డా. బచ్చు సింధు | 3 ఆగష్టు, 2023 |





మన లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మెన్ లయన్ కొండ వేణు మూర్తి గారు కార్యదర్శి లయన్ ప్రకాష్ హెూల్ల మరియు డాక్టర్ విజయ్ దేశ్ ముఖ్ గార్లతో కలిసి కేరళలోని కొచ్చిలో జరిగిన ఆల్ ఇండియా 81వ ఆప్థాల్మిక్ కాన్ఫరెన్స్‌కు హాజరై, నేత్ర వైద్య చికిత్సలో ఉపయోగపడే ఆధునిక పరికరాలు సుమారు రూ. 75 లక్షలు వెచ్చించి కొనుగోలు చేయడం జరిగిన విషయం మీకు విదితమే.

ఈ పరికరం కంటి పరీక్ష సమయాన్ని తగ్గించి గ్లాకోమాపై అంతర్దృష్టిని పెంచుతుంది.

ఈ హంఫ్రీ ఫీల్డ్ ఎనలైజర్ అనేది మనిషి యొక్క దృశ్య క్షేత్రాన్ని కొలిచే సాధనం, ప్రత్యేకించి మోనోక్యులర్ విజువల్ ఫీల్డ్‌ను గుర్తించడం కోసం ఉపయోగిస్తారు. ఎనలైజర్ యొక్క ఫలితాలు దృష్టి లోపం యొక్క రకాన్ని గుర్తిస్తాయి. గ్లాకోమా నిర్ధారణ/ స్క్రీనింగ్, పర్యవేక్షణ మరియు సహాయం కోసం ఉపయోగించే ఆధునిక సాధనం.

రోగి సెటప్‌ను మినహాయించి, ఎనలైజర్ పరీక్ష ప్రతి కంటికి దాదాపు 5–8 నిమిషాలు పడుతుంది. ఇది దృశ్య క్షేత్రంలో నిర్దిష్ట పాయింట్ల వద్ద ఉద్దీపనను గుర్తించే రెటీనా సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. హంఫ్రీ విజువల్ ఫీల్డ్ మీ దృష్టి యొక్క సున్నితత్వాన్ని అంచనా వేస్తుంది.

అత్యంత ఆధునికమైన ఈ యంత్ర పరికరాన్ని సమకూర్చడంతో పాటు దీని వాడకం మరియు నిర్వహణ విధానంపై ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.

ప్రజలకు ఆధునిక వైద్యం అత్యంత చవకగా అందించడమే మా యొక్క లక్ష్యం అని ఆసుపత్రి చైర్మెన్ లయన్ కొండా వేణు మూర్తి అన్నారు.





# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాడేకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి వైద్య ప్రముఖులు మరియు సర్జన్ డాక్టర్ హారిక గారి ఇంటర్వ్యూ

త.జ్యో.: నమస్తే డాక్టర్ గారు తమసోమా జ్యోతిర్గమయ పత్రికకు స్వాగతం

డాక్టర్ హారిక: నమస్తే

త.జ్యో.: డాక్టరు గారు మా పాఠకులకు మీ గురించి క్లుప్తంగా వివరించండి

డాక్టర్ హారిక: నేను డాక్టర్ హారిక, మా స్వస్థలం సిద్దిపేట. నేను MBBS చెల్మెడ మెడికల్ కాలేజీలో చేశాను మరియు డిప్లమా ఇన్ అప్థాల్మాలజీ సరోజినీదేవి హాస్పిటల్‌లో చేశాను. మా వారు మహారాష్ట్ర వాస్తవ్యులు డా. సంజయ్ కరీంనగర్‌లోని లోటస్ హాస్పిటల్‌లో న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్నారు.

త.జ్యో.: లయన్స్ చారిటేబుల్ హాస్పిటల్‌లోకి ఎలా రావడం జరిగినది.

డాక్టర్ హారిక: మావారు కరీంనగర్‌లో సెటిల్ అయ్యారు కాబట్టి నేను కరీంనగర్ రావడం జరిగినది. అప్పుడే నాకు ఈ ఆసుపత్రి గురించి తెలిసినది. ఇక్కడ పేషెంట్లు ఎక్కువగా రావడం వలన పనిలో మంచి అనుభవం వస్తుందనే కారణం ఒకటయితే, ఇది చారిటేబుల్ కాబట్టి పేదవాళ్ళకు సేవ చేయడం అనేది మరొక కారణం. 2014 నుండి ఇక్కడే పనిచేస్తున్నాను.

త.జ్యో.: ఈ సర్జరీలలో ఏమేమి రకాలు ఉన్నాయి?

డాక్టర్ హారిక: ఒకటి SICS అంటే Small Incision Cataract Surgery, ఇది మాన్యువల్‌గా



చేస్తారు. దీంట్లో 6mm కట్ చేయడం జరుగుతుంది. రెండోది Phaco ఇది పూర్తిగా మెషీన్‌తో చేసేది. దీంట్లో కేవలం 2mm కట్ చేయడం జరుగుతుంది. Incision తక్కువ ఉంటుంది కాబట్టి గాయం తొందరగా మానుతుంది మరియు పేషెంటుకు ఎక్కువ అవస్థ ఉండదు. మాన్యువల్‌గా అయితే కంటి కింద ఇంజెక్షన్ చేసి చేస్తారు, అదే Phaco అయితే మెషీన్‌తో చేస్తారు కాబట్టి కంట్లో డ్రాప్స్ మాత్రమే వేసి చేస్తారు.

త.జ్యో.: ఈ సర్జరీలు ఎవరికి చేస్తారు

డాక్టర్ హారిక: సాధారణంగా మాన్యువల్‌గా చేసే SICS సర్జరీలు క్యాంపు ద్వారా వచ్చే పేషెంట్లకు చేస్తాము. ఇతరులకు కూడా చేస్తాము. ఎందుకంటే మాన్యువల్‌గా చేసే సర్జరీలు తక్కువ ఖర్చుతో కూడినవి. Phaco అయితే కొంచెం ఖర్చు

ఎక్కువ. డబ్బులు పెట్టి ఆపరేషన్ చేయించుకునే వాళ్ళు ఎక్కువగా Phaco చేయించుకుంటారు.

త.జ్యో.: అసలు ఈ క్యాటరాక్ట్ సర్జరీ అవసరం రాకుండా అంటే చూపు మందగించకుండా ఏమయినా మూడు జాగ్రత్తలు తీసుకోవచ్చా.

డాక్టర్ హారిక: అలా ఏమీలేదు. ఇది వయసు ప్రకారం సాధారణంగా వచ్చేదే. కానీ డయాబెటిక్ పేషెంట్లకు, వంశపారంపర్యంగా వచ్చే వారికి కొంచెం తొందరగా వస్తుంది.

త.జ్యో.: చిన్నపిల్లలలో ఈ క్యాటరాక్ట్ సమస్య వచ్చే అవకాశం ఉందా? అది ఎలా తెలుస్తుంది.?

డాక్టర్ హారిక: చిన్నపిల్లలలో కూడా వచ్చే అవకాశం ఉంది. చాలా తక్కువ మందిలో ఏడాది లోపు పిల్లలకు కూడా వస్తుంది. అది ఎలా తెలుస్తుంది అంటే కనుపాప తెల్లగా మారుతుంది. దాంతో వారికి చూపు మందగిస్తుంది. అది మనం గమనించి తొందరగా డాక్టరును సంప్రదించి ట్రీట్‌మెంటు చేయించుకోవాలి.

త.జ్యో.: ఆపరేషన్ చేసుకున్నా వాళ్ళకు మళ్లీ అద్దాలు అవసరమా లేక అవిలేకుండా చూపు సాధారణంగా చూడవచ్చా?

డాక్టర్ హారిక: అంటే కంటిలో స్పెరికల్ సమస్య ఉన్నట్లయితే ఆపరేషన్ తర్వాత అద్దాలు ఆవసరం లేకుండా సాదారణ చూపు వస్తుంది. అదే సిలిండ్రికల్ అయితే అద్దాలు అవసరమవుతాయి. దానికి వేరే లెన్స్‌లు అంటే టోరిక్ లెన్స్‌లు ఉంటాయి. అవి వాడితే కంటి అద్దాల అవసరం ఉండదు.

త.జ్యో.: ఆపరేషన్ తర్వాత మళ్ళీ కంటి చూపు సమస్య వచ్చే అవకాశం ఉందా?

డాక్టర్ హారిక: సాధారణంగా ఉండదు కానీ కొంత మందిలో కంటిపై ఓపెసిటీ తగ్గుతుంది. అటువంటివారు చూపు మబ్బుగా ఉందని మళ్ళీ వస్తారు. దానికి మేము కరెంటు ద్వారా చికిత్స చేసి ఆ ఒపేసిటీని తీసేస్తాము. ఈ ఒపేసిటీ తగ్గడమనేది SICS ఆపరేషన్లలో ఎక్కువ వస్తాయి Phacoలో అయితే తక్కువ ఉంటాయి.



త.జ్యో.: ఈ క్యాటరాక్ట్ కాకుండా ఇతర కంటి సమస్యలకు ఇక్కడ చికిత్స అందిస్తారా?

డాక్టర్ హారిక: లేదండీ ఇక్కడ కేవలం క్యాటరాక్ట్ మరియు కొరీజియమ్ అంటే కంటిపై మాంసం పెరగడం, వీటికి మాత్రమే చికిత్స ఉంది. దాంతో పాటు డయాబెటీస్ రెటీనా, గ్లాకోమా మరియు మెల్లకన్నులకు చికిత్స ఈ మధ్యనే ప్రారంభించాం. ఎమర్జెన్సీ సర్వీసు లేదు.

త.జ్యో.: చాలా చక్కని సమాచారమిచ్చినందుకు థాంక్యూ డాక్టరు గారు.

డాక్టర్ హారిక: థాంక్యూ



ప్రజలకు అత్యాధునిక వైద్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాధేకర్ కంటి ఆసుపత్రి, ఇటీవల గ్లాకోమా నిర్ధారణ కోసం ప్రత్యేక ఆధునిక యంత్ర పరకరాన్ని కొనుగోలు చేయడం జరిగినది. ఈ ఆధునిక యంత్రాన్ని మన ప్రియతమ నాయకులు, రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ గంగుల కమలాకర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రి సేవలను కొనియాడారు. గత 35 సంవత్సరాలుగా నేత్ర వైద్యం అందిస్తూ ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నందులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ చైర్మెన్ గౌరవ శ్రీ యాదగిరి సునిల్ రావు, ఆసుపత్రి చైర్మెన్ లయన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మెన్ లయన్ చిదుర సురేశ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు లయన్ డా. టి. మురళిధర రావు మరియు కోలా అన్నారెడ్డి, కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ పెద్ది



విద్యాసాగర్, కార్యదర్శి లయన్ మెతుకు సత్యం, కోశాధికారి లయన్ బొడ్ల కృష్ణ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









**తేదీ 25 జూన్, 2023** రోజున మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మల్లాపూర్ ఆధ్వర్యంలో నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని సుమారు 200 మందికి నేత్రపరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమున్న వారిని రేకుర్తి ఆసుపత్రికి తరలించడం జరిగినది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మల్లాపూర్ అధ్యక్ష, కార్యదర్శి కోశాధికారులను అభినందించారు.



**తేదీ 29 జూన్, 2023** రోజున మెట్టుపల్లి మండలం, వెల్లుల్ల గ్రామ పంచాయితీలో లయన్స్ క్లబ్ ఆఫ్ మెట్టుపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్య శిబిరం సర్పంచి గూడూరు రజిని తిరుపతి ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామంలోని సుమారు 150 మందికి నేత్రపరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమున్న వారిని రేకుర్తి ఆసుపత్రికి తరలించడం జరిగినది.



**తేదీ 30 జూన్, 2023** రోజున రాయికల్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామంలోని సుమారు 160 మందికి నేత్రపరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమున్న వారిని రేకుర్తి ఆసుపత్రికి తరలించడం జరిగినది. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ అధ్యక్షుడు దివాకర్ రెడ్డితో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ మిత్రులకు ముఖ్య వినతి

మీరు ఎంతో శ్రమకోర్చి, మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి పేద ప్రజల కొరకు చేస్తున్న సేవ అభినందనీయం. మీయొక్క సేవకు తగిన ప్రాచుర్యం తేవాలనే తలంపుతోనే ఈ పత్రిక ప్రచురిస్తున్నాము.

కాబట్టి దయచేసి మీరు నిర్వహించే నేత్ర వైద్య శిభిరాల యొక్క సమాచారం, అనగా నేత్ర వైద్య శిభిరం ఎక్కడ నిర్వహించినది, పాల్గొన్న లయన్స్ అధికారులు, సభ్యులు మరియు ఇతర గ్రామ అధికారుల పేర్లతో పాటు ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు మరియు శస్త్ర చికిత్స ఎంతమందికి చేయించారు, మొదలగు వివరాలు మరియు కనీసం రెండు ముఖ్యమైన ఫోటోలు మీ క్లబ్ బ్యానరు కనిపించేవిధంగా తీసుకొని మా ఈమెయిల్‌కు లేదా వాట్సప్ ద్వారా పంపించండి.

**Email: kvm5678@gmail.com**

**వాట్సప్ నంబరు: 63097 20222**

## Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital

## MAY PERFORMANCE

- Total OP saw: 2985
- Total outreach camps conducted: 3 (Because of summer could not conducted camps)
- Total surgeries performed: 501
- Free cataract surgeries performed: 106
- Payment surgeries: 395
- Number of retina OP: 42
- Number of OCTs: 26
- Number of injections given is: 4
- Glaucoma OP: 23
- Number of VFA: 10
- Yag: 1
- Number of Squint OP: 12
- Squint surgery performed: 1

**Konda Venu Murthy**
Chairman

# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి

- ★ మా హాస్పిటల్ గత 35 సంవత్సరాల నుండి కంటి సంరక్షణ మరియు కంటి శుక్లం సమస్యలను తగ్గించడంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తోంది
- ★ అన్ని ఫాకోఎమల్సిఫికేషన్ శస్త్ర చికిత్సలు కేవలం నామమాత్రపు రేటుతో అత్యాధునికమైన కంటి సంరక్షణను అందిస్తుంది.
- ★ ప్రతి నెల క్రమం తప్పకుండా SICS శస్త్రచికిత్సలు చేస్తున్నాము
- ★ వారానికి నాలుగుసార్లు ప్రజల వద్దకు వెళ్ళి క్యాంపులను నిర్వహిస్తున్నాము
- ★ నేత్ర శిభిరాలలో మాత్రమే కాకుండా వారానికి 2 రోజులు ఉచిత వాక్ ఇన్ శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- ★ డయాబెటీస్ రెటీనోపతి, గ్లకోమ మరియు మెల్లకన్ను సమస్యలకు మేము చికిత్స చేస్తున్నాము.
- ★ ఇన్ పేషెంట్లకు సరిపడా మొత్తం 100 పడకలు అందుబాటులో ఉన్నాయి
- ★ మొత్తం ఆపరేషన్ థియేటర్లు 8 మరియు 9 OT టేబుల్స్ అందుబాటులో ఉన్నాయి
- ★ మొత్తం వైద్యులు 6
- ★ మొత్తం సిబ్బంది 55
- ★ ISO 9001 సర్టిఫికెట్ పొందడం జరిగినది
- ★ ISO 9001 గ్రీన్ సర్టిఫికేట్ పొందడం జరిగినది
- ★ రోగులను రవాణా చేయడానికి 2 బస్సులు ఉన్నాయి
- ★ ఆసుపత్రి 3 ఎకరాల్లో విస్తరించి ఉంది
- ★ ఆసుపత్రికి ఇచ్చే విరాళాలు ఇన్‌కమ్‌టాక్స్ 80G నుండి మినహాయించబడ్డాయి

## Do's - చేయవలసినవి


1. Follow medicine as advised by the Doctor.
   డాక్టర్ సూచించిన విధంగా మందులు వాడవలెను.
2. Bring all the prescribed medicines and discharge card every time you come to Hospital.
   మీకు ఇచ్చిన చీటీని మరియు డిశ్చార్జ్ కార్డును ఆసుపత్రికి వచ్చిన ప్రతిసారి తీసుకొని రావలెను.
3. Wash your hands properly and instill one drop of the prescribed medicine.
   చేతులు శుభ్రంగా కడిగి, రోగికి వ్రాసి ఇచ్చిన కంటి చుక్కల మందును ఒక చుక్క మాత్రమే కంటిలో వేయండి.
4. Give a gap of 10-15 minutes between two different eye drops.
   రెండు రకాల చుక్కల మందుల మధ్యన కనీసం 10-15 నిమిషాల వ్యవధి ఇవ్వండి.
5. Use goggles to avoid discomfort from glare and dust for one month.
   కాంతి లేదా వెలుతురు నుండి, దుమ్ము నుండి కంటిని కాపాడడానికి నల్ల అద్దాలు ఒక నెలవరకు వాడండి.
6. You can take your normal diet.
   మీరు ఎప్పటిలాగానే రోజు తినే ఆహారం తీసుకోవచ్చు.
7. You can watch TV/Read/Write.
   మీరు టీవీ చూడడం, చదవడం వ్రాయడం చేయవచ్చు.
8. You can brush and shave. Take care to avoid entry of water into eyes.
   మీ కంటి లోనికి నీరు పోకుండా షేవింగ్ చేసుకోవడం, పళ్ళు తోముకోవడం చేయవచ్చు.

## Don'ts - చేయకూడనివి

1. Do not discontinue medication for any reason.
   ఏ కారణం చేత నైనా కంటి చుక్కల మందు కాని మాత్రలు కాని వేసుకోవడం ఆపకూడదు.
2. Do not rub your eyes. Do not touch the eye with anything like hand kerchief, cloth or tissue paper.
   మీ కంటిని రుద్దటం, కళ్ళు తుడవడానికి చేతి రుమాలు, బట్ట, టిష్యు పేపర్ లాంటివి వాడటం చేయకూడదు.
3. Do not neglect any general acute infections like Cold, Cough. Consult your doctor immediately.
   జలుబు, దగ్గు, మొదలగు తీవ్రమైన అంటూ వ్యాధులు ఉన్నట్లయితే మీ డాక్టరు వద్దకు వెళ్లడంలో అశ్రద్ధ చేయకండి.
4. Do not lift heavy things in the first week after Surgery.
   కంటి ఆపరేషన్ అయిన తర్వాత మొదటి వారంలో ఎలాంటి బరువులు ఎత్తకూడదు.
5. Do not take head bath for 2 weeks. Do not splash water to wash your eyes for two weeks.
   కంటి ఆపరేషన్ అయిన తర్వాత రెండు వారాల పాటు తల స్నానం చేయకూడదు. కళ్లలోకి నీరు పోకుండా చూసుకోవాలి.
6. Avoid chewing tobacco / Betelnuts etc., Smoking & Drinking Alcohol for one month.
   ఒక నెల వరకు పొగాకు, జర్దా మరియు వాటి ఉత్పత్తులు, వక్కలు నమలడం, పొగ త్రాగడం, మద్యపానం లాంటివి చేయకూడదు.
7. Do not put the eye drops in the other eye prescribed for the operated eye.
   ఆపరేషన్ చేసిన కంటి కొరకు వ్రాసిన చుక్కల మందు ఆపరేషన్ చేయని కంట్లో వేయకూడదు.

# నేత్రజ్యోతి

## .....కంటి చూపును బహుమతిగా ఇవ్వండి




మేము చేస్తున్న నేత్ర యజ్ఞంలో భాగంగా సేవా భావం కలిగిన మిత్రులందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కేవలం రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరుమీద కానీ లేదా వారు సూచించిన వారి పేరు మీద కానీ ఒక నిరుపేదకు ఒక IOL సర్జరీ చేయడం జరుగుతుంది. ఇలా ఎంతమందికైనా రెండువేల చొప్పున ఇచ్చి పేదవారికి కంటి చూపును బహుమతిగా ఇవ్వండి. ఒక అంధుడికి చూపు ప్రసాదించడం కన్నా గొప్ప దానం ఇంకేముంటుంది.

మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు లేదా మీ పిల్లల పుట్టినరోజు సందర్భంగా మీరు రెండు వేలు విరాలమిచ్చి ఒక పేదవాడికి చూపును బహుమతిగా ఇవ్వండి.